# 7

# 1 కొరింథీయులకు: లౌకికంతో పెనుగులాడడం

### శీర్షిక

ఈ పుస్తకం పొందినవారి పేరుతో పిలువబడింది, “కొరింథులో ఉన్న దేవుని సంఘమునకు” క్రొత్త నిబంధనలో పౌలు వ్రాసిన రెండు పత్రికలలో యిది మొదటిది (1:2; 2 కొరింథీయులకు 1:1 చూడు).

### పూర్వ చరిత్ర

కొరింథీ పట్టణం ఏథెన్సుకు పడమటి దిశగా ఉంది. చిన్న కంఠ భూమిపై గ్రీసు యొక్క ముఖ్య భూమిని సన్నని ద్వీపకల్పంతో కలుపుతుంది. వర్తకానికి అది కేంద్రమై విగ్రహ సంబంధమైనవాటిలో సహా చెడ్డ తనానికి, వ్యభిచారానికి పేరు మోసినదైయుంది (6:9–11 గమనించు). అందులో గుర్తించవలసింది సౌందర్య దేవత యొక్క గుడి, అందులో “ఆరాధకులకు” వేశ్యాతనాన్ని అందించే వెయ్యిమంది “యాజకురాండ్రు” గమనార్హమై ఉంటుంది. కొరింథు అంత తేలికైన ప్రదేశం కాదు, కాని లోకంతో విసుగుచెంది సువార్త కొరకు సిద్ధమైనవారున్నారు (అపొస్తలుల కార్యములు 18:10).

కొరింథుతో పౌలుకున్న సంబంధం అపొస్తలుల కార్యాలు తెలుపుతాయి. రెండవ సువార్త ప్రయాణ కాలంలో “మాసిదోనియా పిలుపును” పౌలు అంగీకరించి (అపొస్తలుల కార్యములు 16:9); అతడు ఫిలిప్పీ, థెస్సలొనీక, బెరయ పట్టణాల్లో సువార్త ప్రకటించాడు. బెరయనుండి కొద్ది కాలం ఏథెన్సులో గడిపి, చివరకు కొరింథుకు చేరుకున్నాడు. అపొస్తలుల కార్యములు 18:1–17 పాపభరితమైన ఆ పట్టణంలో తన పనిని గూర్చి తెలుపుతుంది. అక్కడ ఒక సంవత్సరం ఆరు నెలలు పని చేసిన తరువాత, యెరూషలేము మీదుగా పౌలు అంతియొకయకు చేరుకున్నాడు (అపొస్తలుల కార్యములు 18:22). బాల్య దశలో అవినీతియనే మురికి గుంటలో చిక్కుకొని తన ఉనికి కొరకు పోరాడుతున్న సంఘాన్ని వదలి వచ్చాడు.

అంతియొకయలో కొద్ది కాలం గడిపిన పిమ్మట, పౌలు తన మూడవ ప్రయాణాన్ని ఆరంభించాడు. గతంలో ఆరంభించిన స్థానిక సంఘాలను సందర్శించుకొంటూ, అతడు ఎఫెసుకు చేరుకున్నాడు. ఎఫెసులో పని చేస్తున్న కాలంలో, కొరింథులోని సంఘంతో సంబంధాలను నిర్వహిస్తున్నాడు (5:9; 2 కొరింథీయులకు 12:14; 13:1 గమనించు). కడకు, రెండు మూడు సంవత్సరాలు ఎఫెసులో గడుపుతున్న కాలంలో, ఒక ఉత్తరాన్ని కొరింథునుండి వచ్చిన ఒక ప్రతినిధి బృందంద్వారా (16:17) అందుకుంటాడు. ఈ

ఉత్తరము మరియు పౌలుకు అందిన సమాచారాన్ని బట్టి “1 కొరింథీయులకు” అనే ఉత్తరం వ్రాయడం తటస్థించింది (16:18ని గమనించు) తొలి 6 అధ్యాయాలు పౌలునొద్దకు చేరిన రిపోర్టులతో డీల్ చేయబడ్డాయి (1:11; 5:1). చివరి 10 అధ్యాయాలు కొరింథు సంఘం పంపిన ఉత్తరంలోని ప్రశ్నలకు జవాబులైయున్నాయి (7:1; “మీరు వ్రాసినవాటి విషయము”). వ్రాయబడిన కాలం క్రీ.శ. 55-57 అయ్యుండవచ్చు.

అన్య సమాజంలో ఆరంభింపబడిన సంఘము యొక్క పెనుగులాటను గూర్చిన బహు స్పష్టమైన చిత్రాన్ని ఈ ఉత్తరం మనకు ప్రసాదిస్తుంది. ఆ పోరాటంవలన ఏర్పడిన సమస్యలతో దైవ ప్రేరేపితులగు రచయితలు ఎలా వ్యవహరించారో చిత్రించబడింది. ఎక్కువ భక్తిహీనతకు త్వరగా దిగిపోతున్న లోకంలో, మన సమాజానికి ఈ రచనలోని సందేశం ఎంతో తగినదైయుంటుంది.

**అవుట్‌లైన్**

I. రిపోర్టులకు జవాబు: దిద్దుబాటు (1-6).
   A. పరిచర్యలు; విభజనలు (1-4).
   B. సంఘాన్ని పవిత్రం చేయడం; సహవాసాన్ని తొలిగించడం (5).
   C. సభ్యులపై యితర సభ్యులు న్యాయస్థానాలకు వెళ్లడం (6).

II. ఉత్తరానికి జవాబు: ఉపదేశం (7-16).
   A. వివాహపు సమస్యలు మరియు “దుస్థితి” (7).
   B. విగ్రహములకు బలి యిచ్చిన భోజనం (8-10).
   C. సమాజ కూడిక సమస్యలు (11).
      1. స్త్రీలు “ముసుకు వేసికొనడం.”
      2. ప్రభురాత్రి భోజనం.
   D. అద్భుత వరములు, ప్రేమ (12-14).
   E. శరీర పునరుత్థాన మర్మము (15).
   F. పదార్థ సంబంధమైన సహాయము: కానుకలు (16).

**1 కొరింథీ పత్రికనుండి పాఠాలు**

కొరింథు సంఘము సమస్యలతో నిండియుంది, అయినా అది యింకను “దేవుని సంఘమైయుంది.” దాని సభ్యులు యింకను “పరిశుద్ధులే” (1:2). ప్రభువు సంఘాన్ని (ఏ స్థానిక సంఘాన్నైనా) అంత త్వరగా విడిచిపెట్టవద్దు.

“లౌకికంతో పెనుగులాడుట లేక పోరాడుట” అనేది ఈ పత్రిక యొక్క చర్చనీయాంశముగా చెప్పబడింది. “లౌకికము” అనేదాన్ని మనం నిర్వచింపవలసియుండవచ్చు. “లోకం మీద చాల హెచ్చుగా మొగ్గు చూపడాన్ని” లౌకికంగా సూచింపబడింది. కొరింథీయులకు ఉండినదే నేటి సమస్యగా సహజంగా ప్రత్యక్షమౌతుంది. భక్తిహీనతలో మునిగి తేలుట వారి చుట్టూ జరుగుతుంది. ఆలాటి “లౌకికం” మన ప్రధాన సమస్య

కాకపోవచ్చు, గాని రాబోయే లోకంపై కంటె మనం ఎక్కువ ప్రాముఖ్యతను ఈ లోకంపై పెట్టే అవకాశముంది. మనలో ప్రతి ఒక్కరం పరీక్షించుకుందాం.

ఈ పుస్తకం యొక్క చర్చనీయాంశాన్ని వ్యక్తపరచే ఒక విధానం “దైనందిక జీవితంలో సువార్త యొక్క అభ్యాస సంబంధమైన ప్రభావం.” మొదటి కొరింథీయులకు వ్రాసిన పత్రిక సిలువతో సంతృప్తిపరచబడింది (1:23; 2:2; వగైరాలు) సిలువ గాధ కేవలం మన హృదయాలను కదిలించడానికి ఉద్దేశింపబడిన గాధయే కాదు. అది మన జీవితాలపై ప్రభావాన్ని కనుపరచుతుంది.

అనేకులకు, ఈ పుస్తకంలోని ప్రధానాంశం 13వ అధ్యాయం; బైబిలులోని ప్రేమ అధ్యాయం. 13వ అధ్యాయాన్ని సరిగా ఉపయోగించాలంటే సందర్భాన్ని చూడాలి. చర్చలో ఉన్న అంశం ఆత్మ సంబంధమైన అద్భుత వరములు (అవుట్‌లైన్ చూడు). పౌలు అలవాటు ప్రకారం, ఆత్మ సంబంధమైన కృపావరములను యివ్వడానికి కొరింథీయుల మీద తన చేతులుంచియుంటాడు (1:7; అపొస్తలుల కార్యములు 19:6; 8:18 గమనించు). వారికి అనుగ్రహింపబడిన కృపావరములను వారు తప్పుగా ఉపయోగిస్తున్నారు. అధ్యాయం 12 వరాలను పేర్కొంటున్నాయి; *అధ్యాయం 13 అద్భుత వరాలు గతించిపోతాయి;* అధ్యాయము 14, “అద్భుతాలు నిలిచియున్నంతవరకు, వాటిని ఎలా ఉపయోగించాలో తెలుపుతుంది.” 13వ అధ్యాయంలో ప్రేమ, అద్భుత వరాల మధ్య ఉన్న తారతమ్యాన్ని, ప్రత్యేకించి, “భాషలు” మాట్లాడడం చర్చించబడింది (వారు చదువని భాషలో మాట్లాడారు).

ఈ ఉత్తరానికి కోరిన ఫలితాన్ని పొందింది (2 కొరింథీయులకు 7:6నుండి.) ప్రజలతో డీల్ చేయడంలో అతి ప్రాముఖ్యమైన సంగతి దేవుని సందేశంచేత వారి హృదయాలు తాకబడడం వారు ఆత్మ సంబంధులుగా ఉన్న చోట కాదు.

---

## యేసు ద్వారా విజయం! (1 కొరింథీయులకు 15)

*విజయము!* అంటే నీ మనస్సులో ఏ భావాలు పుట్టతాయ్? యుద్ధం ముగిసిందా? క్రీడాకారుని విజయం కొనియాడబడిందా? ఏదో యొక వ్యక్తిగత విజయమా? ఆ పదం సూచించేది ఏమైనాసరే, ఉత్సాహం అనేది ఎల్లవేళలా దాని భావమైయుంటుంది.

బైబిలు లేఖనాల్లో బహు ఉత్సాహకరమైన భాగాల్లో ఒకటి 1 కొరింథీయులకు 15లో కన్పిస్తుంది. ఈ అధ్యాయం వ్రాయడానికి ఏది ప్రేరేపించిందో మనకు తెలియదు. ఒకవేళ క్రైస్తవులలో తమవారినెవరినైనా సమాధి చేసి, అభయాన్ని వారు కోరుతున్నారేమో. తన ఉద్దేశాన్ని ఎవరైనా తేలికగా తలంచ చూచారేమో (12, 35 వచనాలు). కారణమేమైనా, బైబిల్లో ఒక మహా గొప్ప అధ్యాయం ఫలితంగా వచ్చింది.

1 కొరింథీయులకు 15వ అధ్యాయం గుండా వెళ్లి ముగింపులో జరిగిన విజయోత్సవాన్ని అభినందిద్దాం.

I. పునరుత్థానం యొక్క ప్రమాణత్వము (15:1-34).

  A. పౌలు వారికి ప్రకటించిన సువార్తను, ప్రత్యేకించి పునరుత్థానాన్ని

జ్ఞాపకం చేస్తున్నాడు (1-4 వచనాలు). పునరుత్థానానికి రెండు ప్రమాణికమైన రుజువులను అతడు యిచ్చాడు (3-11 వచనాలు).

1. లేఖనాలు (3, 4 వచనాలు).
2. నేరుగా చూచిన సాక్షులు (5-11 వచనాలు).
   ఎ. అపొస్తలులవంటి నమ్మదగిన సాక్షులు.
   బి. అయిదువందలవంటి అధిక సాక్షులు.
   సి. ప్రభువు సహోదరుడైన యాకోబు, పౌలుల అసాధారణమైన సాక్ష్యాలు; వారి జీవితపు మార్పును ఆలోచించు.

B. క్రీస్తు లేవకుంటే శరీర పునరుత్థానం లేనట్టేనని పౌలు త్వరగా గుర్తిస్తున్నాడు (12-19 వచనాలు).

1. పౌలు ప్రకటన కూడ వ్యర్థం.
2. వారి విశ్వాసం వ్యర్థం, అర్థం లేనిదైయుంటుంది.
3. అపొస్తలులు దేవునికి తప్పు ప్రతినిధులుగా ఉన్నారు.
4. వారు యింకను తమ పాపములలోనే ఉండి, నశించినవారైయుంటారు.
5. మృతులైన క్రైస్తవులు నశించియుంటారు; వారు శాశ్వతంగా మరువబడతారు.
6. అందరికంటె క్రైస్తవులు దౌర్భాగ్యులైయుంటారు.

C. "ఇప్పుడు క్రీస్తు లేపబడ్డారు" అనే దృవీకరణతో పైన చెప్పబడిన ప్రతిపాదనలన్నీ అనవసరమని తెలుపుతున్నాడు (20-34 వచనాలు).

1. రెండు ఉదాహరణలు యివ్వబడ్డాయి (20-23 వచనాలు):
   ఎ. క్రీస్తు "ప్రథమ ఫలం," మన పునరుత్థానానికి ఆయన గ్యారంటీ (లేవీయకాండము 23:9-14 గమనించు).
   బి. లోకంలోనికి ఆదాము మరణం తెచ్చాడు; క్రీస్తు జీవాన్ని తెచ్చారు! (రోమా 5:12-21 చూడు.)
2. మరణం నశింపజేయబడుతుంది (24-32 వచనాలు). "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు, మొదటి సంగతులు గతించిపోయెనని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని" అని ప్రకటన 21:4 అంటుంది.
   ఎ. అందుకే కొందరు "మృతుల కొరకైన బాప్తిస్మము" పొందారని 29వ వచనంలో ప్రస్తావించబడింది. (చనిపోయిన క్రైస్తవులను వినిమయించేలా వారు ప్రజలకు బాప్తిస్మం యిస్తున్నారని దీని అర్థం.)
   బి. అందుకే పౌలు వ్యతిరేకులైన అవిశ్వాసుల యెదుట

సంరక్షింపబడ్డాడు (30–32 వచనాలు).

D. వర్తింపు చేయబడింది: మనం బ్రదికింపబడతాం, గనుక అబద్ధ బోధకులు మనలను తప్పు త్రోవకు మల్చకుండేలా జాగ్రత్తపడదాం (33, 34 వచనాలు).

II. పునరుత్థానపు విలువ (15:35–58)!

A. మనం నూతన దేహాలను పొందుతాం (35–50)!

1. వివరింపనొల్లపడనిదాన్ని "వివరించడంలో," బైబిలు తరచుగా పోలికలను ఉపయోగిస్తుంది. ప్రకృతిలోనుండి ఉదాహరణలను పౌలు ఉపయోగింపనారంభించాడు (35–41 వచనాలు). పునరుత్థానాన్ని లేక పునరుత్థాన దేహాన్ని గూర్చిన మన కుతూహలాన్ని సంతుష్టిపరచ దేవుడు ప్రయత్నించలేదు; అయితే మనం ఎరగవలసిన దానిని ఆయన మనకు తెలుపుతాడు!

   ఎ. మనం పొందబోయే దేహాలు నేడు మనకు ఉన్నవాటికి *భిన్నమైనవి.*

   బి. నేడు మనకున్న దేహాలకు నూతన దేహాలు *సంబంధం* కలిగియుంటాయి. మనం యింకా మనంగానే ఉంటాం! సమాధిని దాటి మన వ్యక్తిత్వం నిలిచియుంటుంది.

   సి. నూతన దేహాలు *శ్రేష్ఠమైనవి*, అనంతంగా శ్రేష్ఠమైనవి!

2. "ప్రకృతి సంబంధమైన" శరీరాన్ని పౌలు "ఆత్మ సంబంధమైన" శరీరానికి పోల్చుతున్నాడు (42–50 వచనాలు)! మిగిలిన యితర సంగతులలో, అతడు ఆదామునకు, క్రీస్తుకును మధ్యగల పోలికలను తిరిగి చర్చిస్తాడు (45వ వచనంనుండి.).

B. మనం *జయిస్తాం* (51–57 వచనాలు)!

1. యేసు తిరిగి వచ్చినప్పుడు ఏమి జరుగుతుంది (51–53 వచనాలు)?

2. ఇది *విజయం* (54–57 వచనాలు)!

   ఎ. పాపము మీద విజయం: అటు దోషము, యిటు పర్యవసానాలు.

   బి. మరణం మీద విజయం!

C. చేయబడిన రెండవ వర్తింపు: మనం లేపబడతాం గనుక, మనం నిరాశ పడనవసరం లేదు; మనం విడిచిపెట్టకూడదు. ఆయన వచ్చినప్పుడు ప్రభువు కొరకైన మన ప్రయాస బహుకరించబడుతుంది (58 వ.)!

ముగింపు

ఇప్పుడు నీవు పోరాటములో అపజయం పొందవచ్చు, కాని ఇప్పుడు నీవు నీటి

బాప్తిస్మమందు "ఆయనతో కూడ లేపబడి" నూతన జీవములోనికి నడిచినయెడల అంతిమ విజయం నీదే అవుతుంది. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము" అని రోమా 6 అంటుంది (3-5 వచనాలు; 6, 17, 18 వచనాలు కూడ చూడు).